సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ప్రణాళికా బద్ధంగా గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, ఫిబ్రవరి 22 : గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్ చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం ప్రణాళికాయుతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు రావడం సంతోషకరమన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించి, పూర్తయ్యేలా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కంతాయపాలెంలో రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులు, టిక్యాతండాలో రూ. 20 లక్షలతో నూతన పంచాయతీ భవన నిర్మాణం, రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులు, పెద్దామంగ్యాతండా హ్యాబిటేషన్, చిన్న మంగ్యాతండాలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు, భోజ్యాతండాలో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల పనుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్న అంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్యాం సుందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పీఆర్ ఏఈ యుగేంధర్, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ మౌనిక, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల సంతోష్, పట్టణాధ్యక్షుడు సోమరాజశేఖర్, నరేందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా వేదికలో గ్రామాల వారీగా సమీక్ష నిర్వహిస్తున్న అధికారాలు

ఉపాధి పనుల్లో రూ.12లక్షల అవినీతి

- రికవరీకి ఆదేశం
- రాత్రి వరకు కొనసాగిన ఈజీఎస్ ప్రజావేదిక

నెల్లికుదురు, ఫిబ్రవరి 22 : జూలై 2021 నుంచి మార్చి 2023 వరకు నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన రూ.13కోట్ల ఉపాధి పనుల్లో సుమారుగా రూ. 12లక్షల అవినీతి జరిగినట్లు ఉపాధి ప్రజా వేదికలో వెల్లడైంది. మండలంలోని 36 గ్రామాల్లో రూ. 13 కోట్లతో చేపట్టిన ఎస్ఎంఎస్ స్ట్రెంచ్, ఓసీటీ, నీటి కాల్వల తవ్వకాలు, చెరువుల్లో పూడికతీత, పల్లెప్రకృతి వనాలు, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నాటిన మొక్కలు, తదితర పనులపై ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రెండు రోజులుగా జరిగిన ప్రజా వేదిక గురువారం రాత్రి ముగిసింది. ఉపాధి ఏపీడీ శాంతకుమారి మాట్లాడుతూ.. గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై జరిగిన సామాజిక తనిఖీ వివరాలను ప్రజా వేదికలో గ్రామాల వారీగా సమీక్షించినట్లు తెలిపారు. చాలా గ్రామాల్లో చేయని పనులకు చెల్లింపులు జరిగాయని, పనులకు కేటాయించిన నిధుల కంటే ఎక్కువ చెల్లింపులు జరిగినట్లు గుర్తించామన్నారు. మొత్తంగా సుమారు రూ.12 లక్షల అవినీతి జరిగిందన్నారు. వాటిని రికవరీ చేయడానికి ఆదేశించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, ఎంపీవో మాధవి, సామాజిక తనిఖీ బృందం పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

డోర్నకల్, ఫిబ్రవరి 22: డోర్నకల్‌లోని పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కస్నాతండా క్రాస్ రోడ్డు వద్ద సమ్మక్క–సారలమ్మ జాతరలో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, మాదా శ్రీనివాస్, తాళ్లూరి గంగాధర్, శీలం శ్రీను, కాలా సుమీర్ చంద్‌జైన్, దాసరి నానియాదవ్, నాగరాజు, ఖాదార్‌బాబా, మహేశ్, ప్రదీప్ తదితరలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **SIDDAMSHETTY VASANTHA KUMARI** (New Name), previously called **SIDDAMSHETTY VASANTA KUMARI** (Old Name), and residing at # H.No. 16-5-137/2, PERUKAWADA, RAILWAY GATE, WARANGAL - 506002. NTW-00

★I, JANGA SREEMATHI W/o. AVULA RAJAIAH R/o. H.No. 2-10-399, Teachers Cly, Ph-2, Waddepally, Hanamkonda, Warangal TS-506370 changed name as AVULA SRIMATHI. NT-311621

PLOT FOR SALE

★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు–కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/– మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో – లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475 NTW-323017

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

గూడూరు : అమ్మవార్ల గద్దెల వద్దకు కంక వనాన్ని తీసుకెళ్తున్న వడ్డెలు

మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే, డీఎస్పీ, తహసీల్దార్, సీఐ

కొలువు దీరిన వనదేవతలు

- వట్టివాగు జాతరకు పోటెత్తిన భక్త జనం
- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్
- నందిమేడారంలో భక్త జన సందడి
- కనుల పండువగా సమ్మక్క, పగిడిద్దరాజు కల్యాణం

గూడూరు, ఫిబ్రవరి 22 : మచ్చర్ల, దామరవంచ అటవీప్రాంతంలోని చింతలగట్టు వట్టివాగు సమ్మక్క, సారలమ్మ గద్దెలు భక్తజనంతో పులకించిపోయాయి. తల్లులిద్దరూ గద్దెలకు చేరడంతో వేలాదిగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. సమ్మక్క తల్లి ఆగమనం ఉద్విగ్నభరితంగా సాగగా, దారి పొడవునా భక్తులు సాగిలపడి తల్లిని స్మరించుకున్నారు. ప్రధాన పూజారి దారం సిద్ధు అటవీప్రాంతంలోని సూర్యుడిగుట్ట నుంచి కుంకుమ భరిణీ రూపంలో తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. అమ్మవారు వస్తున్నంత సేపు శివసత్తులు, వడ్డెల పూనకాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ గద్దెలకు చేరడంతో భక్తులు దర్శించుకున్నారు. శుక్రవారం తల్లులిద్దరూ భక్తులకు దర్శనమివ్వనుండగా, లక్షలాదిగా భక్తులు తరలిరానున్నారు. చింతలగట్టు, గబ్బిలాలమడుగు సమ్మక్క, సారలమ్మ జాతరలో అమ్మవార్లను గురువారం ఎమ్మెల్యే మురళీనాయక్, డీఎస్పీ తిరుపతిరావు, తహసీల్దార్ శ్వేత, సీఐ రాజు, ఎస్సై నగేశ్ ఇతర అధికారులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



బయ్యారం: నందిమేడారం ఆలయంలో భక్తుల కోలాహలం

వనదేవతలకు మొక్కులు

బయ్యారం : నందిమేడారంగా ప్రసిద్ధిగాంచిన నామాలపాడు సమ్మక్క–సారలమ్మ ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. గిరిజన ఆరాధ్య దైవాలు సమ్మక్క–సారలమ్మ జాతరకావడంతో జిల్లాలోని గిరిజన గ్రామాల నుంచే కాకుండా, పక్కన ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం వంటి జిల్లాల నుంచి వేలాది భక్తులు తరలివచ్చి దర్శించుకుంటున్నారు. జాతర మొదటి రోజు సారలమ్మను గద్దెలపైకి తీసుకురాగా, రెండో రోజు సమ్మక్కను గిరిజన పూజారులు చిలకలగుట్ట నుంచి ఆదివాసీల నృత్యం, మహిళల పూనకాల నడుమ తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. తల్లులిద్దరూ గద్దెలపై కొలువుదీరడంతో భక్తులు దర్శించుకొని తన్మయత్వం పొందుతున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. సమ్మక్క గద్దెపైకి చేరుకున్న తర్వాత గురువారం రాత్రి పగిడిద్దరాజుతో కనుల పండువగా కల్యాణం జరిపించారు. జాతర సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగ అలంకరించారు. పెద్దెత్తున తరలివచ్చిన భక్తులతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. ఎస్సై ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

జయప్రదం చేయాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 22 : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో నిర్వహించే రాజ్యాంగమే దళితుల ఎజెండా సభకు మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి, జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు అశోద భాస్కర్ కోరారు. స్థానిక విశ్రాంతి భవనంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఆంధ్రా మాలమహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 25న కాకినాడలో రాజ్యాంగమే దళితుల ఎజెండా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు జాతీయ అధ్యక్షుడు దయాకర్, మాజీ ఎంపీ హర్షకుమార్ అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

'సద్గురు సేవాలాల్ జయంతిని విస్మరించిన ప్రభుత్వం'

మరిపెడ, ఫిబ్రవరి 22 : ప్రపంచ బంజారాల ఆధ్యాత్మిక గురువు సద్గురు 285వ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయ కర్త రమేశ్ జాదవ్ గురువారం ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను గౌరవించి సంత్ సేవాలాల్ భోగ్ భండార్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సేవాలాల్‌ను విస్మరించిందన్నారు.

కమ్యూనిస్టులు ఏకం కావాలి

పెద్దవంగర, ఫిబ్రవరి 22 : దేశలోని కమ్యూనిస్టు శక్తులన్నీ ఏకం కావాలని సీపీఐ ఎంఎల్ డివిజన్ నాయకుడు ఎం వీరన్న కోరారు. గురువారం మండలకేంద్రంలో మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే కమ్యూనిస్టు పార్టీల ఐక్యత మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్లు విడుదల చేశారు. నాయకులు నవీన్, భిక్షం, సంపత్, వెంకన్న పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

అంకితభావంతో పని చేయాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- బయ్యారం పీహెచ్‌సీ, కస్తూర్బా విద్యాలయం సందర్శన
- విధులపై నిర్లక్ష్యం వహించొద్దని సూచన

బయ్యారం, ఫిబ్రవరి 22 : అధికారులు అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సూచించారు. గురువారం ఆయన బయ్యారం పీహెచ్‌సీని సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం బయ్యారం, గంధంపల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. క్షయవ్యాధిని సమూలంగా నివారించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. వ్యాధి తగ్గిందని విడిచి పెట్టొద్దని, ఆ చుట్టుపక్కల వారి ఆరోగ్యాలను కూడా పరిశీలించి నమూనాలు సేకరించి జిల్లా వైద్యశాలకు నివేదికలు తెప్పించుకోవాలన్నారు. అదేవిధంగా వేసవికాలం సమీపించడంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచాలని, నూతనంగా నిర్మించిన పాఠశాల గదులకు కరెంటు సౌకర్యం కల్పించాలని అధికారులను అదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. జిల్లా వైద్యశాఖ అధికారి అంబరీష, తహసీల్దార్ సుల్తానా, ఎంపీడీవో శ్రీనివాసరావు, డాక్టర్లు విజయ్, సాగర్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలు జరగాలి

డోర్నకల్: సాధారణ ప్రసవాలతో జరిగే మేలు, ఆపరేషన్ల వల్ల కలిగే నష్టాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని కలెక్టర అద్వైత్‌కుమార్ సింగ్ డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన డోర్నకల్ జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు. జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అక్కడి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరిశీలించారు. సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యులు, సిబ్బందికి చెప్పడంతోపాటు గర్భిణులకు అవగాహన కల్పించారు. ప్రతి గదిని పరిశీలించి రోగులకు అందించే మందులు, రికార్డు నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అంబరీష, హెచ్ఎం నర్సింహారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సద్విజ, సీహెచ్‌వో వీరాబాబు, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో రైతులకు రక్షణ లేదు

అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మ దహనం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : బీజేపీ పాలనలో దేశంలోని రైతులకు రక్షణ లేకుండా పోయిందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. రైతులపై కాల్పులకు నిరసనగా గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ హక్కులను కాపాడుకునేందుకు పోరాటం చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతున్నదన్నారు. వెంటనే రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లింగన్న, పాపన్న పాల్గొన్నారు.

రైతులపై దాడి సిగ్గు చేటు

టీపీటీఎఫ్ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

రైతులు మళ్లీ రోడ్డెక్కడానికి కేంద్ర ప్రభుత్వం విధానాలే కారణమని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని రైతులు నిరసన తెలుపుతుంటే, కేంద్రం వారిపై దాడులు చేస్తున్నదన్నారు.

మహబూబాబాద్ రూరల్ : కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

రైతులపై కాల్పులు దురదృష్టకరం

కేసముద్రం: పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చెల్లించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కాల్పులు జరపడం దురదృష్టకరమని ఐఎఫ్ టీయూ, ఏఐకేఎంఎస్ నాయకులు లింగన్న, బాబన్న అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బట్టు వెంకన్న, అన్నారపు హనుమంతు, చిట్టిమల్ల అశోక్, కాజాపాషా, లాల్‌సింగ్, రమేశ్, యాకయ్య పాల్గొన్నారు.

దంతాలపల్లి: కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

రైతులపై దాడి సిగ్గుచేటు

దంతాలపల్లి: పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలని ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం దాడి చేయడం సిగ్గుచేటని ఏఐకేఎంఎస్ నాయకులు అన్నారు. మోదీ రైతు వ్యతిరేక విధానాలను నిరసనగా గురువారం మండల కేంద్రంలోని వరంగల్–ఖమ్మం రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. సంఘం జిల్లా నాయకుడు ఊడుగుల లింగన్న, యాకయ్య, భిక్షపతి, వంశీ, రాజశేఖర్, వెంకన్న, అఖిల్, లిగయ్య, సర్వం, వెంకన్న, భిక్షం పాల్గొన్నారు.

పోలీసులను కఠినంగా శిక్షించాలి

గార్ల: హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతు శుభకరణ్‌సింగ్ కాల్చి చంపిన పోలీసులను కఠినంగా శిక్షించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సక్రు అన్నారు. రైతు మృతికి నిరసనగా గురువారం మండల కేంద్రంలోని ఏఐకేఎంఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, రాజు, మనోహర్, తేజ, లోక్యా, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గూడూరు, ఫిబ్రవరి 22 : మండలంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం ఎమ్మెల్యే మురళీనాయక్ 30 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, డీటీ కోమల పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఏపూరులో పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దామరవంచ గిరిజన గురుకులాన్ని తనఖీ చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను, నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు.

సమ్మక్క- సారలమ్మకు మొక్కులు

డోర్నకల్, ఫిబ్రవరి 22 : కస్నాతండా క్రాస్ రోడ్డు వద్ద జరుగుతున్న సమ్మక్క– సారలమ్మ జాతర గురువారం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి, మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అమ్మవార్లు గద్దెల మీదికి రానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహణ కమిటీ ఏర్పాట్లు చేసింది.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : పట్టణ శివారులోని అనంతారం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ అమరావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2 వరకు గడువు పొడిగించామన్నారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లకు సైతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవాలన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్డీవో పురుషోత్తం

నీడనిచ్చే మొక్కలను పెంచాలి

గూడూరు, ఫిబ్రవరి 22 : నర్సరీల్లో నీడ, పండ్లనిచ్చే మొక్కలు పెంచాలని డీఆర్డీవో పురుషోత్తం సూచించారు. గురువారం ఆయన బొడ్డుగొండలో నర్సరీని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని నర్సరీల్లో వనసేవక్‌లను నియమించి మొక్కలకు నీళ్లు సమృద్ధిగా పట్టాలని, కలుపు తీయడంతో పాటు షిఫ్టింగ్ గ్రేడింగ్, షెడ్‌నెట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈసీ బన్సీలాల్, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

పట్టుబడిన నల్లబెల్లం, పటికను చూపుతున్న ఎస్సై జీనత్ కుమార్

16 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

గార్ల, ఫిబ్రవరి 22 : అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను గార్ల పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై జీనత్‌కుమార్ కథనం ప్రకారం.. మర్రిగూడెం క్రాస్ రోడ్డు వద్ద హెడ్ కానిస్టేబుల్ జైరాజు, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, మంగీలాల్ అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అందులో 16 క్వింటాళ్ల నల్లబెల్లం (32 బస్తాలు), 50 కిలోల పటికను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్నిపోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నల్లబెల్లం, పటిక తరలిస్తున్న మరిపెడకు చెందిన సుంకరి శ్రీకాంత్, గూడెల్లి రఘును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పీహెచ్‌సీలో క్షయవ్యాధి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

దంతాలపల్లి, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో గురువారం క్షయ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా టీబీ నోడల్ పర్సన్ చలపతి మాట్లాడారు. టీబీ నిర్ధారణ పరీక్ష కోసం తెమడను సేకరించినట్లు తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలోని నర్సింహుల పేట, దంతాలపల్లి మండలాల నుంచి వచ్చిన 28 మంది నుంచి నమూనాలను సేకరించినట్లు తెలిపారు. డాక్టర్లు చైతన్య, బాలాజీ, సుజాత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

గార్ల, ఫిబ్రవరి 22 : ఇల్లెందులో ఈ నెల 27వ తేదీన జరిగే సంత్ సేవాలాల్ జయంతి ముగింపు సభను విజయవంతం చేయాలని ఇల్లెందు ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పాల్తీయ కిషన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. గిరిజన నాయకులు అశోక్, రామ్‌సింగ్ పాల్గొన్నారు.

హ్యాండ్‌వాష్ కోసం రూ.30 వేల వితరణ

తొర్రూరు, ఫిబ్రవరి 22 : మండలంలోని చెర్లపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం హ్యాండ్ వాష్‌ను 2001– 2002 పూర్వ విద్యార్థులు రూ. 30 వేలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండి తాము చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా పిల్లల సౌకర్యం కోసం సాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగన్న, యాకూబ్ పాషా, ఉపాధ్యాయులు తనుజ, సభియాభాను, జయపాల్‌రెడ్డి, యాకూబ్ అలీ, కరుణాకర్‌రెడ్డి, నర్మదా, రవీందర్, మల్లేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్కా కుటుంబానికి ఆర్థికసాయం

డోర్నకల్, ఫిబ్రవరి 22 : డోర్నకల్‌లో గుర్కా డబ్బార్ కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మాదా శ్రీనివాస్, శీలం శ్రీను వారి స్నేహితులు సాయంతో రూ.50వేలు సేకరించి గుర్కా డబ్బార్ కుటుంబానికి అందజేశారు. కాలా సుశీల్ కుమార్ జైన్, కన్యాలాల్, రవి, అశ్వక్, పాల్గొన్నారు.